# గ్రామాల అభివృద్ధే బీఆర్ఎస్ ధ్యేయం


పైడిమడుగులో సంజయ్ కల్వకుంట్లకే మా మద్దతు అంటూ నినాదాలు చేస్తున్న మహిళలు

- పనిచేసే ప్రభుత్వానికి అండగా నిలువాలి
- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ కల్వకుంట్లకే మా మద్దతూ అంటూ స్పష్టం చేసిన మహిళా సంఘాల సభ్యులు
- పైడిమడుగు, చిన్నమెట్‌పల్లి, మోహన్‌రావుపేట, తిమ్మాయిపల్లిలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

కోరుట్ల రూరల్, అక్టోబర్ 3: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. మంగళవారం పైడిమడుగు గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం, గ్రామ సమైఖ్య సంఘ భవనాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే చిన్నమెట్‌పల్లిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన గోదాం, కార్యాలయం, మోహన్‌రావుపేటలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని, తిమ్మాయిపల్లిలోని నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయాచోట్ల ఎమ్మెల్యే మాట్లాడుతూ, సహకార సంఘాల అభివృద్ధికి పక్కా భవన నిర్మాణాలను చేపడుతూ రైతులకు అందుబాటులో ఎరువులు, విత్తనాలను అందిస్తున్నామన్నారు. రైతుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ రైతు బీమా, రైతు బంధు సాయాన్ని అందిస్తున్నారన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేశారని గుర్తు చేశారు. మహిళలు ఆర్థికంగా ఎదుగేందుకు వడ్డీలేని రుణాలను ఇచ్చి మహిళా సంఘ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. 2018 వరకు పీఎఫ్ ఉన్నవారికి దసరా కానుకగా సీఎం కేసీఆర్ పెన్షన్లను ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి అందిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కరోనా కష్టకాలంలో కూడా పెన్షన్ అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని కొనియాడారు. సీఎం కేసీఆర్ మహిళల కోసం అనే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కాగా పైడిమడుగులో మరో రెండు మహిళా సంఘ భవనాలను నిర్మిస్తానని హామీ ఇచ్చారు. కాగా మహిళా సంఘాల సభ్యులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకు అండగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువా, పూలమాలలతో మహిళలు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావు, సర్పంచుల ఫోరం జిల్లా గౌరవాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, సహకార సంఘాల అధ్యక్షులు అయిల్నేని జగన్మోహన్‌రావు, బండి భూమయ్య, సింగిరెడ్డి నర్సారెడ్డి, గడ్డం ఆదిరెడ్డి, సర్పంచులు దమ్మ భీంరెడ్డి, నూత్‌పెల్లి గంగరాజు, సరికెల్ల మల్లారెడ్డి, ఎంపీటీసీలు గడిగొప్పుల మాధురి, కార్గోరు నర్సయ్య, జిల్లా సహకారం సంఘం అధికారి సత్యనారాయణగౌడ్, మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే కల్వకుంట్ల పర్యటన

మెట్‌పల్లి, అక్టోబర్ 3: కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు బుధవారం మెట్‌పల్లి పట్టణంలో పర్యటించనున్నారు. పాత బస్టాండ్ వద్ద చాకలి ఐలమ్మ, భారత్ పెట్రోల్ పంప్ ఎదుట జ్యోతిబా పూలే విగ్రహాల ఆవిష్కరణతోపాటు పట్టణంలో రూ.10 కోట్ల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. వెంకట్‌రెడ్డి గార్డెన్స్, మనోహర్ గార్డెన్స్‌లో ఆసరా పింఛన్ దారులకు కార్డులు, మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తారని స్థానిక మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ బుధవారం తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత అధ్యక్షతన జరిగే ఆయా కార్యక్రమాలకు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాల గడువు పొడిగింపు

జగిత్యాల రూరల్, అక్టోబర్ 3: తెలంగాణ ఓపెన్ స్కూల్‌లో 2023–2024 విద్యా సంవత్సరానికి ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలకు 13వ తేదీ వరకు దరఖాస్తుల గడువు పొడిగించినట్లు కరీంనగర్ ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ పీ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాలకు చెందిన వారు పట్టణంలోని తపోవన్ హైస్కూల్‌లో సంప్రదించాలని స్కూల్ ఏఐ కో ఆర్డినేటర్ అనుమల్ల శ్యామ్ మరో ప్రకటనలో తెలిపారు. వివరాలకు 98492 66786 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

## నూతన నియామకం

కోరుట్ల, అక్టోబర్ 3: తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెంకటాపూర్ గ్రామానికి చెందిన ద్యావనపల్లి గంగాధర్ నియమితులయ్యారు. ఈమేరకు వేదిక జిల్లా అధ్యక్షుడు సిరిసిల్ల సురేశ్ నేత మంగళవారం నియామక ఉత్వర్వులు జారీ చేశారు. ఐక్య వేదిక ద్వారా నేతన్నలు, కార్మికుల పరిరక్షణ కోసం, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. గంగాధర్ నియామకంపై వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసం భూమానందం, కార్యదర్శి జక్కుల ప్రసాద్, సహాయ కార్యదర్శి రుద్ర సుధాకర్ హర్షం వ్యక్తం చేశారు.

## పట్టణ సుందరీకరణకు సహకరించాలి


పాత బస్టాండ్‌లోని డివైడర్‌పై ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

మారుతీనగర్, అక్టోబర్ 3 : పట్టణ సుందరీకరణకు ప్రజలు సహకరించాలని మంగళవారం మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజల సౌకర్యార్థం, ట్రాఫిక్ ఇబ్బందులు, పట్టణ సుందరీకరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న విగ్రహాలను రీప్లేస్‌మెంట్ పద్ధతిన డివైడర్ల జంక్షన్ల వద్ద ఏర్పాటు చేస్తామన్నారు. కాగా బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహంతో పాటు మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు.

## ఆర్మీకి సర్పంచ్ కుమారుడి ఎంపిక


అజయ్

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 3: పాటిమీది తండా సర్పంచ్ జరుపుల బుజ్జి కుమారుడు అజయ్ ఆర్మీకి ఎంపికయ్యాడు. కరీంనగర్‌లో శిక్షణ పొంది అజయ్ ఆర్మీకి ఎంపిక కాగా, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు అభినందించారు.

## దేవీ శరన్నవరాత్రోత్సవాల కరపత్రం ఆవిష్కరణ

కోరుట్ల, అక్టోబర్ 3: పట్టణంలోని కాలేజీ గ్రౌండ్ సమీపంలో ఉన్న దుర్గా ఆలయంలో దేవీ శరన్నవరాత్రోత్సవాల నిర్వహణకు సంబంధించిన కరపత్రాలను కోరుట్ల ఆర్డీవో రాజేశ్వర్ మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పెండెం గణేశ్, ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల వాసికి అవార్డు

కోరుట్ల, అక్టోబర్ 3: పట్టణానికి చెందిన కటుకం సురేందర్ మహాత్మా గాంధీ ఎక్సలెన్స్ సర్వీస్ అవార్డుకు ఎంపికయ్యారు. లంబోదర కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ సరస్వత పరిషత్ హైదరాబాద్‌లో నిర్వహించిన అవార్డుల పంపిణీ కార్యక్రమంలో సినీ నటుడు వైభవ్ సూర్య చేతుల మీదుగా సామాజిక సేవలకు సురేందర్ అవార్డును అందుకున్నారు. అవార్డు గ్రహీతను అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అడ్వైజర్ కటుకం రాజేంద్రప్రసాద్, క్లబ్ జిల్లా ఉప గవర్నర్ కైలాస నాగేశ్వర రావు, జోన్ చైర్మన్ కటుకం రాజశేఖర్, క్లబ్ అధ్యక్షుడు పాటిల్ ధరందీప్ అభినందించారు.

## కేసీఆర్‌ను మూడోసారి సీఎంను చేయడమే లక్ష్యం


జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తున్న సిరికొండ కురుమ సంఘం సభ్యులతో బాపురెడ్డి, నాయకులు

### మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి

కథలాపూర్, అక్టోబర్ 3: కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సిరికొండలో వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో కురుమ సంఘం సభ్యులు సమావేశం కాగా అక్కడికి వెళ్లి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. సీఎం కేసీఆర్‌కు అండగా ఉండాలని కోరారు. అనంతరం సంఘం సభ్యులతో కలిసి జై తెలంగాణ నినాదాలు చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, నాయకులు వర్ధినేని నాగేశ్వర్‌రావు, సర్పంచ్ గాండ్ల వీణ, స్వామి, నాంపెల్లి లింబాద్రి, ముదాం రవి, ముజీబ్, గట్ల మహేశ్, గుంటుక మహేశ్, కుర్మ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డికి ప్రసాదాన్ని అందిస్తున్న అర్చకులు, అధికారులు

## కొండగట్టులో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే పూజలు

కొడిమ్యాల(మల్యాల), అక్టోబర్ 3: ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ అంజనేయ స్వామి దేవాలయాన్ని మంగళవారం నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శింపజేసి స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు రఘు, ఉప ప్రధాన అర్చకుడు చిరంజీవి, స్థానాచార్యులు కపీందర్, ఆలయ ఏఈవో బుద్ది శ్రీనివాస్, సూపరింటెండెంట్ సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### అంజన్నను దర్శించుకున్న హీరోయిన్


ఆలయంలో సినీ నటి అనన్య, నాయకులు

కొడిమ్యాల (మల్యాల), అక్టోబర్ 3: కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని మంగళవారం వకీల్ సాబ్ సినిమా హీరోయిన్ అనన్య కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు వారికి ఘన స్వాగతం పలికి స్వామివారిని దర్శింపజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కొడిమ్యాల మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ మొగిలిపాలెం రమేశ్, కొలాపురం రమేశ్, శ్రీనివాస్‌గౌడ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి


వైద్యులను సన్మానిస్తున్న ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పోన్‌కంటి వెంకట్

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 3: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి అందె ఉదయ్‌కుమార్ అన్నారు. మంగళవారం వర్షకొండలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును నిర్వహించి రోగులకు వైద్య పరీక్షలు చేశారు. సుమారు వంద మందికి రోగులను పరీక్షించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటి పరిశుభ్రతతో పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం వైద్యులను ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు పొన్‌కంటి వెంకట్, ఉప సర్పంచ్ లక్ష్మణ్, కార్యదర్శి రాకేశ్ శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఉష, మాధవి, భవాని తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు ఈవోపై కమిషనర్‌కు ఫిర్యాదు

కొడిమ్యాల(మల్యాల), అక్టోబర్ 3: కొండగట్టు ఈవో టంకశాల వెంకటేశ్‌పై ఆలయ డైరెక్టర్ ప్రవీణ్ మంగళవారం రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఆలయంలో సమావేశాలు నిర్వహించాలని కోరగా నిర్వహించడం లేదని, భక్తులు, డైరెక్టర్లతో ఈవో వెంకటేశ్, సూపరింటెండెంట్ సునీల్ దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు వినతిలో తెలిపారు. విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.